REGED N. O N 45
3313

గోలకొండ పత్రిక.

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక.

సంపుటము ౧౯ ● హైదరాబాదు దక్కను శా, శ. ౧౮౬౬ పార్థివ సం. అధిక చైత్ర బ. ౫ (౧౯౪౫) సోమవారము ● సంచిక ౮౯

జర్మనీ బాగా దెబ్బమీద దెబ్బ తినీ కూలుతూ ఉన్నది

ఇండియా ప్రభుత్వం మళ్లీ ఓడింది

ఆర్థికపుబిల్లును ఎత్తి పార వేసిరి

ఢిల్లీ శాసనసభలో భారతప్రభుత్వం మరొకమారు ఓడిపోయెను. ఆర్థికపుబిల్లును ఇదివరకే అంగీకరించక సభ్యులు త్రోసివేసియుండిరి. వైస్రాయిగారు దాన్ని మళ్లీ ఆలోచించి అంగీకరించవలసిందని సిఫారసుచేసి శాసనసభలో ప్రవేశపెట్టించినాడు. మళ్లీ తీవ్రంగా చర్చలు జరిగినవి. ౫౦ మంది బిల్లుకు ప్రతికూలముగాను ౪౦ మంది ప్రభుత్వానికి అనుకూలముగాను ఓటు ఇచ్చిరి. బిల్లు మరల ఓడిపోయెను.

భూలాభాయి దేశాయిగారు బిల్లును ఎత్తిపారవేయవలసిందని శాసనసభకు తెలుపుతూ ఇట్లుల మాట్లాడిరి.

అయ్యా ఈ బిల్లును గూర్చి శాసనసభవారు ఎనిమిది తొమ్మిది దినాలు ఏకధాటిగా చర్చించి చర్చించి తుదకు త్రోసివేసిరికదా. ౪౫ మంది దీనిని గూర్చి ఉపన్యాసాలు ఒసగియుండిరికదా, అట్టిదాన్ని మళ్లీ ఆలోచించండయ్యా అని సిఫారసుచేసి వాపసు పంపించేదానికి వైస్రాయిగారి కెన్ని గుండెలున్నవో యేమో?

మొన్ననే రేడియోను విప్పి ఇంగ్లీషు రేడియోవార్తలను వినుచుండగా ఒక ముచ్చట వింటిని "జర్మనీ యుద్ధమునకు బ్రిటిషువారు పాపపరిహారార్థము జరిమానా కోరుచున్నది" అని వింటిని. పాపపరిహారార్థము ప్రాయశ్చిత్తాన్ని బ్రిటను కోరుతున్నదంటే ప్రపంచములోని యెందరో సామ్రాజ్య నిర్మాతలున్నా ఆ దేవపరిహారమును కోరుతూ ఉండవలసినదేకదా. అంతకంటె యెక్కువగా కోరవలసింది, ఇంగ్లండు స్వాతంత్ర్యాన్ని నాశనంచేయ గోరినందుకు బ్రిటను ప్రాయశ్చిత్తం కోరేదైనట్లయితే, అట్టి అనేకపాపాలపై ఇంగ్లండు ఆత్మపరిశుద్ధతను పొందవలసి వస్తుందికదా. ఈ ప్రాయశ్చిత్త విధానం మాటలతో కాక కార్యరూపంగా ఉంటే పసందుగా ఉంటుంది. మా దేశ వ్యవహారాలను ఇప్పుడే మేమే విచారించుకొనే అధికారాన్ని కోరుతున్నాము.

వనపర్తిసంస్థాన స్థితిగతులు

స్కీముధాన్యం తప్పేదీ?

సంస్థానమంతట స్కీము ధాన్యము కార్పొరేషను ధాన్యము వసూలై కొత్తకోట వనపర్తి గోదాములకు వందలాది బండ్ల ధాన్యము చేరినవి. యింకను చేరుచున్నవి. కాని కార్పొరేషను స్కీము ధాన్యము డబ్బు మాత్రం వెంటనే రైతుల కిచ్చుటలేదు.

పట్టాభిషేకం మాఫీ లెక్కడపోయె?

సంస్థానములోని చాలా గ్రామాలలో గ్రామాధికారులు గ్రామ పంచాయతీలు కలిసి బాకీలు రైతుల కిచ్చే స్కీము ధాన్యము డబ్బులో పట్టు కొని ఇచ్చుచున్నారు. రైతులు గ్రామాధికారుల దగ్గరకు వెళ్లి శ్రీ రాజాగారి పట్టాభిషేక సమయములో మాఫీ నిచ్చియున్నారు కదాయని విచారించగా మాకు తహశీలునుండి వసూలుచేయుటకు ఆజ్ఞ వచ్చినదని చెప్పుచున్నారు. యిందువలన సంస్థాన గ్రామాల ప్రజలలో అసంతృప్తి కలిగినది. కాని యీ కరువు కాలములో పరిస్థితులనుబట్టి ప్రతియొకరును యేదు మనుషుల ధాన్యము వసూలుచేసి ధాన్యపు డబ్బు నంతయు బకాయలో పట్టుకొనుట న్యాయమని ఎవరు చెప్పగలరు. రైతులకు పండక పండక స్కీము కార్పొరేషను ధాన్యము చెల్లించేటపుడె నానా కష్టములకు గురి అయ్యి కొంగ మార్కెట్టులో కొని తెచ్చి చెల్లించిరి. యిట్టి అవస్థలకు పాలుపడే సమయములో స్కీము ధాన్యపు డబ్బులో బకాయిలు పట్టుకొనుట ఎంత న్యాయమో? యిదీ గాక తకావీలు గూడ వసూలు చేయుచున్నారు.

బెంగాలు మంత్రివర్గము పెల్లడని స్పీకర్ నిర్ణయించిన తర్వాత కొత్త సెక్షను ప్రకారము బెంగాలు గవర్నరు ప్రభుత్వాన్ని సొంతం చేసుకొని చేతులలోనికి తీసుకొన్నారు.

\+ \+

రష్యా భాషలోనికి మహాభారతాన్ని తర్జుమాచేసి అచ్చువేస్తున్నారు. ప్రాచీన హిందూదేశ చరిత్రపై ఉపన్యాసాలిచ్చేదానికి ఇండియానుండి కొందరివారిత్రకులను పిలిపించుకొంటున్నారు.

యుద్ధపరిస్థితి

అమెరికా సైన్యాలు రైనునదిని దాటి ఏకధాటిగా జర్మనీలోనికి చొచ్చుకొనిపోతూవున్నవి. ఇంతవరకు ౧౦౦ మైళ్ళు జర్మనీలోనికి పోయినవి. ఇది జర్మనీకి చాలా గొప్పదెబ్బ. జర్మను సైన్యాల ధైర్యం సన్నగిల్లుతున్నవి. ఇంక లాదినాలు జర్మనీ యుద్ధంలో నిలువలేదు అని ఐసెన్‌హోవరు అమెరికా సేనాని తెలిపినాడు.

వారందినాలలో జర్మనీ పడిపోతుంది

రాయిటర్ యుద్ధవిలేఖరి మూడు ఒక్క వారంలో జర్మనిని కత్తికింద పెట్టి దాసోహం అనక తప్పదు, అని అభిప్రాయపడినాడు. వారందినాలు తప్పితే ఒక్కనెలలో తప్పకుండా జర్మనీ పని పూర్తి అవుతుంది. ఇదితప్పదు అని అభిప్రాయ పడుతున్నారు.

తూర్పురంగం

జర్మనీకి తూర్పులో రష్యా సైన్యాలు విజృంభిస్తునే ఉన్నవి. పశ్చిమ హంగరీలను దహనువరకు ముందుకు రష్యా సైన్యాలు సాగుతున్నవి. జర్మనీని రిహద్దులోని గిడ్నియా డాన్జిగ్ అనే పట్టణాలు రష్యా వారివశమైనవని జర్మనీ వారే వ్రాసుకుంటున్నారు. ఆస్ట్రియా సరిహద్దులో రష్యా సైన్యం చెకోస్లో వకియాలోకి దూసుకుపోతూవున్నది.

జర్మనీ దక్షిణములోని రూర్ మండలం ఇంకా ఖండము పూర్తిగా అమెరికా సైన్యాల వశమైపోయినది. అటుపైన రష్యా సైన్యం బెర్లినుకు ౩౦ మైళ్లదూరములో పొంచివుంది ఇటు దక్షిణమునుండి అమెరికా సైన్యాలు ఒత్తుకొనిపోతున్నవి. ఇకనెందుకయ్యా యుద్ధం అని జర్మను ప్రజలు అనుకొంటున్నారు. అందుకు జర్మను అధికారులు తిట్లుతున్నారు. "జర్మనీని పేరు దాని గుర్తు లేకుండా తుడిచివేసే ప్రయత్నంలో శత్రువులున్నారుకదా. ఇక మా నుండి యుద్ధం చేయ్యాలె ఉండక వేరేమార్గం లేదు" యుద్ధావినాశం వరకు తుదివరకు యుద్ధమే చేయవలెనని గోబెల్సు గప్పాలుకొట్టు ఉన్నాడు.

విజ్ఞాననికేతన వార్షికోత్సవము

"సైన హాజనులవ ద్వారే వృ. టాను"

శ్రావణ్ ౧౫-౧౬-౧౭ తేదీలలో అమ్మారిపేట్టులో విజ్ఞాన నికేతన వార్షికోత్సవము శ్రీ మాత కాళికా సాయాజులవారి అధ్యక్షతన జరుగబోవుచున్నది. ఈ సందర్భముగా శ్రీ యుత గోపరాజు రామచంద్రరావు యం.ఏ.గారు విచ్చేయుచున్నారు. వారు రాము రాగంమదియూ, హాజనులవద్ద నేనా నివాసము ఏర్పాటుచేయ వలసియున్నదనియూ తెలియపరచిరి. వీరికొరకు ఆచిన్నము హాజనసేవకులకు మార్గవర్శిని. ఏకలపుర పేట్టులో నున్న తెంపుదినములు కార్యకర్తలు సమూహేశ్వలు ఎదురునట హాజనవారిలో వారివిడిదియుండె ఏర్పాటు చేయబడును. కాన హాజన సేవకులు. కార్యకర్తలు తప్పక పాల్గొనెదరు.

సమయసందేశాన్ని వినండి

ఉత్తమమైన సరకు కొనేవారికి ఉత్తమతరుణం ఈ అవకాశాన్ని చేజిక్కించుకొండి

మేము మా గ్రాహకులకొరకై ఎల్లప్పుడు ఉత్తమోత్తమమైన బనారసీ మరియు బెంగుళూరు సరుకులను నిలువ చేసి వాటిని చాలాకనిష్ట ధరలకు అమ్ముచుంటిమి కాని ప్రస్తుతము మా వద్దకు వచ్చిన సరుకు వంటి మరొక సరకు యింతవరకెన్నడు రాలేదు ఇంతగాక అవి యిప్పుడు అమ్మబడుచున్న ధరలకు లోగా అమ్మబడ లేదు కారణం మేమునగా మునుపటి సరుకును చౌకగా ఖరీదుచేసియుంటిమి,

నిస్సందేహముగా ఇది అపూర్వమైన తగ్గింపు మా సరుకును పరీక్షించి చూడండి

మేము చెప్పిన విషయము నిజమో కాదో పరిశీలించి సరుకు చూసిన తరువాత నే యూతరుణం నుండి లాభము పొందండి ఎందుకంటె ... కొద్దికాలము సరకు ఎక్కువగా అమ్ముడుపోవుచున్నది.

ఫోను { పో: 3:18
గ్రాం "సర్వీస్"

బనారసీ తర్బా తార్బా
" వాలాపోత్ "
" జరీస్టీకటు 3
" సిల్కు నటు "

బెంగుళూర్ తార్బానా కొత్తనమూన
" ఫ్యూర్ సిల్కు "
మైసూర ఫ్యూర్ సిల్కు "
" కాటను జరీను బార్డర్ "

కోయంబత్తూర్ కాటను "
" జరీను బార్డర్ "

సేలం " " "

అన్నిరకముల బనారసీ బెంగళూరు మొదలగు చీరలు రవికల ఖాన్లు మొదలగు అన్ని రకాల బట్టలు దొరుకును

శ్రీరామనవమి పండుగ వస్తున్నది

అక్బర్ బ్రదర్స్

పత్తర్‌గట్టి హైదరాబాద్ దక్కన్

శ్రీ అంబాళ్ నెం. 1 మదరాసు నస్యము

అసమానమగు పేరును కీర్తియును బొందినది

మాఆఫీసుస్పెషల్ నస్యము

3 తులముల దబ్బాలలో అన్నిచోట్ల దొరకును

దబ్బా పైని యిచ్చట కనబడియున్న ట్రేడ్‌మార్కును గమనించి కొనుడు

శ్రీ అంబాళ్ అండ్ కంపెనీ

తపాల్ పెట్టె నెం 3 మదరాస్

దర్‌గయాల్ ...

ఫోను నెం 3462

సుల్తానుబజారు ... దక్కను

గోలకొండ పత్రిక

పార్థివ సం॥ అధిక చైత్ర బ॥ ౫ సోమవారము

మన క్రొత్త విద్యా మంత్రి

విద్యావ్యాప్తి కావలెను. త్వరగా కావలెను. దాని కపకరమగు విధానాన్ని అవలంబించవలెను. అని భారతదేశమంతా ప్రతిధ్వనించి పోయినది. యుద్ధానంతర ప్రణాళికలలో సార్జెంటు ప్రణాళిక ఒకటి కలదు. అదికూడా తృప్తికరముగా లేదని చెందవలసినవారంతా అంటున్నారు. యుద్ధానికి పూర్వము నార్ధా విధానము అందందు ప్రారంభమైయుండెను. కాంగ్రెసు మంత్రాంగాలన్నీ వయోజనవిద్య, ఉచితవిద్య, ప్రాథమికవిద్యావిస్తరణ అని నానాముఖాల విద్యావ్యాపకం చేస్తూ వచ్చెను. కాని అంతలో యుద్ధంరావడము ఆ మంత్రాంగాలు వెళ్ళిపోవడం, రాజకీయ ప్రతిష్టంభనము ఇవన్నీ ఒక్కపెట్టున జరిగెను.

మన హైదరాబాదు రాజ్యములో జనులలో విద్యవాలా తక్కువ. ఈ విద్యావ్యాపకం నత్తగుల్లనడకతో సాగుచున్నదని నిమ్నులు బహుకాలమునుండీ చేస్తూనే ఉన్నారు. దేశీసంస్థానాలలో విద్యావ్యాపకం బ్రిటిషిండియాకన్న వెనుకబడిందని అంటారేమో అట్లేమీలేదు. కొన్ని దేశసంస్థానాలలోని విద్యావ్యాపకంచూస్తే బ్రిటిషిండియా ప్రభుత్వం సిగ్గుతో తలవంచుకోవలసివస్తుంది.

మైసూరు సంస్థానములో ప్రతిమూడుండ్లకు చదరపుమైళ్ల కొకబడి ప్రకారం ఏర్పాటుచేసినారు. ప్రతి [illegible] మంది కొక బడియుంచుటకలదు. విద్యావ్యాప్తి యీ క్రిందివిధముగా కొన్నిసంస్థానాలలో కలదు,

సంస్థానం	వేయింటికి చదువు వచ్చినవారు,
తిరువాన్కూరు	౪౭౭
కొచ్చిను	౩౫౪
బరోడా	౨౩౦
మైసూరు	౧౩౦
హైదరాబాదు	౬౯

సంస్థానాదాయంలో ఈ క్రిందివిధముగా విద్యకై వ్యయం చేస్తున్నారు.

బరోడా	౧౫,౦
కొచ్చిన్	౧౬,౩
మైసూరు	౧౭.౧

మైసూరులో ప్రతిమనిషిపయి ఏడాదికి [illegible] విద్యపయి వ్యయంచేస్తున్నారు.

ఈ విషయాలలో తిరువాన్కూరులో నూటికి ౪౦ కంటె ఎక్కువ కొచ్చినులో నూటికి ౩౪ కంటె ఎక్కువ జనులు చదువవచ్చినవార్లై యున్నారుకదా! తిరువాన్కూరుకంటె పదింతలు పెద్దదైన మన రాష్ట్రంలో అక్షరాస్యులు నూటికి ఏడింటికి లోపలనే ఉన్నారనిన అది మనకుగౌరవప్రదము కాదు,

ఇట్టి స్థితియున్న దేశములో మనకుక్రొత్త విద్యామంత్రిగారు లభించినారు. వారు సర్వజన ప్రియులైన గౌరవనీయులు శ్రీనవాబ్ అలీయావర్‌జంగుగారు (?) [illegible] పదవిలో నియుక్తులైన్నట్లైన ప్రభుత్వము వారు ముఖ్యముగా మె. షు. వ. నిజాం ప్రభువుగారు వంద్యులై యున్నారు. ప్రజాప్రతినిధుల కోరికననుసరించి ఇట్టి నియామకముచేసి యుండినచో ఇంకను మేలయినదియై యుండును కాలము.

హెచ్చైనవారు ముఖ్యస్థానాలలో నియుక్తులగుట సాధారణమైనది. కావున మేమనివిచారించితే మంచినిపుణులు కొంతవరకు లభించుట. నిపుణులు దయతోపాటు తీవ్రబుద్ధిమంతులుగా నియుక్తులైనవారివలన కొంతలోపలి ముస్లిం అనుభవజ్ఞులుగా సిద్ధము చేయవచ్చును. ముస్లిం "కోటి కొంచెమువెలుగుచేత" మట్టముద్దలను నింపిన దిబ్బబోగ్యాలు కారుకదా, మైసూరు సంస్థానములో విద్యుత్ శక్తి లేనప్పుడు ౧౦ ఏండ్లలోపలనే తమ ముస్లిం[illegible] నిపుణులను వివేకాలంకరించి చేసుకొనిరి హైదరాబాదులోను గైర్‌ముల్కీల దిగుమతికి ఒకమేర ఒకఅవధి ఏర్పాటుచేస్తే బాగుంటుంది. కాని సర్వకాలాలలో దిగుమతులు చేయుట ముల్కీల ఆత్మగౌరవమునకు భంగకరము. గౌ. మహమ్మదు అజం గారు పక్కాముల్కీ. అందుచేత మేము చాలా ఆనందిస్తున్నాము.

గౌ. క్రొత్తవిద్యామంత్రిగారిలో ఉత్తమగుణాలున్నవి. చక్కని విద్యావ్యాప్తి పరీక్షాకలను నీరు వేయగలిగినవారు. పరీక్షాకలను విజయవంతముగా సాగించు శక్తి గలవారు. విద్యకై ఉదారముగా వ్యయము చేయుదురు. తొందరగా రాష్ట్రవిద్యావ్యాప్తిని చాలాహెచ్చుగా కావింపగలరు.

స్వయముగా మేధస్సంపన్నులు తమ విద్యాశాఖలో బుద్ధిమంతులెవ్వరో జ్ఞానులెవ్వరో గుర్తుపట్టగలరు. రాష్ట్రమందు తొందరగా విద్యావ్యాప్తి కావలెనన్న విద్యాశాఖ సంస్కరింపవలసియుండును. పెద్దలు అక్కరలేనవారు, వృద్ధులైనవారు యూలలో ఉత్సాహంతో మిగతవాండ్లు వెళ్ళిపోవలసినవారు. వికలాంగులు. అనర్హులు, ఉండినట్లయిన వారినితొందరగా తొలగించుటయో లేక ఇతరశాఖలలోనికి పంపుటయో జరుగవలసియుండును,

గౌ॥ మహమ్మద్ అజంగారికి విద్య, విద్యార్థులపై అపారమగు ప్రీతి కలదు. కాలములో ఎందరో ప్రొఫెసర్లు ఆచార్యులు దాంతీతులు కళాశాలలలో గొప్పగొప్పవేతనాలు పొంది విద్యాబోధకై నియుక్తులైనారు. కాని వారిలో చాలామంది విద్యార్థులహృదయాలలో స్థానం సంపాదించుకొన్నవారు కారు. శ్రీ అజంగారట్టివారు కారు, ఎవరెవరు యేం డ్లక్రిందట వారివద్ద చదివి పోయిన వారినందరిని వారు గుర్తుపట్టగలరు. వారిలో బుద్ధికుశలతగలవారికి సహాయముచేయునట్టి స్వభావము కలవారు. ఈ గుణాలు ఆచార్యులందరిలో ఉండవు.

పక్షపాతమన్నది మతశాఖలో చెల్లునేమో? కాని విద్యాశాఖలో అట్టిదిలవమాత్రమైనా చెల్లరాదు. అన్యాయము పక్షపాతం జరిగిందనిన దానిని సవరించి న్యాయప్రదానము చేయుటకు ఈవిద్యామంత్రిగా ఉన్నారుకదా అని విద్యాసంబంధముకల వారందరున్నూ ధైర్యపడగలరు.

మన రాష్ట్రములో ప్రాథమిక విద్యావ్యాప్తి అపారముగా కావలెను. పల్లెపల్లెలో విస్తృతమైన పోషకపాఠశాల (ఇన్స్టిట్యూషన్) యుండవలెను ౧౦౦౦ జనసంఖ్యగల గ్రామాలలో బడులను కూడిన వయోజన పాఠశాల యుండవలెను ఆపాఠశాలలో రాత్రిపాఠశాల లేర్పాటుకావలెను. వాటికి స్త్రీ పరిషత్ సహాయముకావలెను.

మన రాష్ట్రములో [illegible] స్థాపింపబడెను అవకాశమున్నచో [illegible] కావలెను. [illegible] పాఠశాలలు [illegible] [illegible] వైద్యశాలలు [illegible] ఏర్పాటుచేయవలెను. ముస్లిం [illegible] అత్యవసరమై [illegible] [illegible] [illegible] [illegible]

వైతాళికుడు

కొంతవరకు పరిపాటులు లేక చెదిరిపోవుచున్న లోకములో మేము చేరినవారమేయని సవినయముగా మనవిచేయుచున్నాము. కాలము నెట్లు గడపుదుమా యున్న [illegible] కాలమంతయు గడచిపోవుచున్నది. చూచుచుండి దినమున కాదినము మాకు పెనునో యున్నట్లుగా, తలమీద బరువెత్తినట్లుగా [illegible] సూర్యోదయమైనదినిర భయము. ఏమిచేయుటకును తోచదు. సోమరులమనస్సులో పాములు కట్టుకొనునందు రిచియే కాదేమో, అందుచే మొన్నటి "పార్థివ" ఉగాదినాడు మేమొక బృహత్తరమైన పనిని చేయుటకు సంకల్పించినాము. పనిలేక మేము తలపెట్టుకొన్న పనికి మీరు మమ్ములను సహాయానింతురో అవమానింతురో మా కక్కరలేదు. మా పనివల్ల మాకు లాభముచేకున్నను దానివల్ల ఇతరుల లాభము పొందినను మాకు చాలును. ఇతరులనగా "ఆంధ్రు" లనియె మా యభిప్రాయము. మే మంతటి నిష్కామదీక్షతో నిస్వార్థ కార్యపూరత్వముతో బయలుదేరుచున్నాము.

"ఉరుపు మీరెవ్వరో చెప్పకుండ మాకీ గొడవయంతయు నెందుకయ్యా?" అని మీరు అవసరపడక పూర్వమే మా వృత్తాంతము మీకు నివేదించెదను.

"మేము మే" మనగా మాతో ఐదుగురము న్నాము. ఇదివరకెవరి కెవరో [illegible] అక్కడక్కడి వాండ్ల మైనను అందరము నీనాడు ఒక్క చోటికి చేరినాము. మా కాపురపు స్థలము హైదరాబాదు మీకో మాపై ఉత్తర ప్రత్యుత్తరములుండవు. మా చిరునామా [illegible], గల్లీ, ఇంటిసంఖ్య యివన్నియు మీ కనవసరము [illegible] మాని వైచుచున్నాము. మా "ఆత్మకథ" ఇప్పుడు మీకు వినిపించుట మొదలుపెట్టితే చేంతాడంత మగును, అంతకు పూర్వము కొంత సంగ్రహముగా మనవిచేయుదును,

లోకమంతయు "పెద్ద" యనుచుండే వ్యవసాయము [illegible] మొదలుపెట్టుటచేతను, "ఆకాశ [illegible]" అని [illegible] తగిన న్యాయము ముందుచేతను, "నను మాసిన వర్మమా?" యని తెలుగువారే భావించుటచేతను, ముందు నా విషయమేదో ముచ్చటించి తరువాత మావాండ్లను గూర్చి ప్రస్తావింతును,

నోమరులారా! నన్ను "వైతాళిక" డందురు, అది మా తల్లిదండ్రులు ముద్దుకొరకు పెట్టినపేరు కాదు. ఇప్పటికి నాకాపేరే రూఢియై పోయినది. అందుచే నా పేరు మీకు చెప్పుచున్నాను, అసలు నాపేరు కాదు. నా చిన్నప్పుడు నాకు మాతాత యనగా ఎక్కువ మాలిమియుండెడిది. అయన యెప్పుడును నామీద ఈగ వ్రాలనిచ్చేవాడు కాదు. ఆయన యనగా మా యింటిలో సింహస్వప్నము! అందుచే నేనాయనయొద్ద ఉన్నంతసేపు, నావైపు చేటిసాటివారుకూడా ఎవ్వరికిని గుండె ఆడేదికాదు. నాకు మొదటినుండియు నిద్రమెలకువ యెక్కువ. కోడి కూయకమునుపే లేచి, తాతపక్కలోనికి చేరి, "తాతా! తెల్లవారవచ్చినది, లే! నాకు పద్యాలు చెప్పు!" మని పేచీపెట్టేవాడను. దానంత ప్రొద్దెక్కగనే "తాతా! భోజనానికి వేళయైనది లే!" యని యట్లు ఆయన వెంబడి బడుచుండెడివాడను. ఒకప్పుడాయన "ఏమిరా? వైతాళికునివలెనన్ను నావెంట బడుదువు!" వని పరిహాసము చేసినా అదిమొదలు ఆ పేరేపట్టు కొని అందరు నన్ను పిలువసాగినారు. రెండవపేరు సంపాదించుకొన్నానుగదా యన్న ధీరతతో, నేను ఎవ్వరట్లుపిలిచినను పలుకుచు రావడమువల్ల, అదే నాకు స్థిరపడిపోయినది! నా స్వరూప స్వభావములతో స్వరూపమును గుర్తించి-నేను కవీశ్వరుడను కాపోయినప్పటికిని- అప్పుగ్రుడ్డినట్లు, పూసగ్రుచ్చినట్లు వర్ణించి చెప్పగలను: నా స్వభావమునుగూర్చి నేనేమి చెప్పినను మీకునచ్చదు, ఎవరినిగూర్చి వారు తమ గుణదోషములను నిర్ణయముగా, నిష్పాక్షికముగా నిరూపించి చెప్ప ఎక్కడనో గాని. సార్వత్రికముగ జరుగదుగదా: ఒకవేళ నేనట్టి చేయ ప్రయత్నించినను మీరు నమ్మరు. నేను కోరినట్లుగ, విశ్వసించుదనన్న నమ్మకము ఎట్లు కల్గును? అందుచే నాస్వభావమునుగూర్చి నేనై వ్రాయక, నా ప్రవర్తనమునుబట్టి, మీరు మీచిత్తము వచ్చినట్లు, నిర్ణయించుకొని తృప్తిపడవచ్చునని మీకే వదలివైచుచున్నాను, ఇదిగో నా స్థితిగతులందురా నేనంతసంపన్న కుటుంబమునకు చెందినవాడను కాను. అయినను, ఒకరివద్దకి వెళ్ళి "దేహి" యని చేయి చాచవలసిన అగత్యముగాని ఒడలు వంచినేగాని జరుగదన్న భయముగాని, లేనివాడను. అందుచే ఇంతవఱకును కుండలలో గుణాలు తోలుచుండి, యిప్పుడే ప్రపంచములో పడుచున్నాను.

మాలో రెండవవాడు మేధావి శాస్త్రి, ఇతడు పేరుకుతగిన ప్రతిష్ఠ కలవాడు. ఎట్టివారిలోను చేయి కలుపుకొను సామర్థ్యము కలవాడు ఇంగ్లీషు. ఆంధ్రము, సంస్కృతము ఈ మూడు భాషలలోను కొంత ప్రజ్ఞ కలవాడు. మన దక్షిణ పథభాషలలో కుశల పాండిత్యము కలవాడు అంతు గొంతులేకుండ సభలలో ఉపన్యాసము లీయగలవాడు. మాటలో చమత్కారము ఉద్ధతి ఎత్తుగడ పొందిక మొదలగు ఉపన్యాస గుణములు నిలువరించుకొన్నవాడు.

ఎంతటివిచిత్రమైన విషయమును గూడ ఇట్టె విడదీసి అరటిపండొలిచి చేతబెట్టినట్టు అందీయగలవాడు భారతీయ విజ్ఞాన సభ్యతలపై వల్లమాలిన అభిమానము కలవాడు. ఇతడు దేనికైనను ఒప్పుకొనగలడుకాని భారతీయ విజ్ఞానమునుగూర్చి పల్లెత్తి కాసంత దూషించెనా ఎంతవానినైనను సరియే గడ్డి పోచకంటె కనిష్ఠముగా చూచుట కలవాటు పడినవాడు. దాని గౌరవమును నిలువబెట్టుటకు దాని కొఱకై యెంతటి త్యాగమైనను చేయుటకు సిద్ధముగా నున్నట్లు చెప్పుచుండువాడు అన్నివిషయములలో అధునిక విజ్ఞానగ్రంథములు కలవాడు వాదనలో తన చేయిక్రింద దైనను మీదనని వీరిలో నిగబట్టి సింహనాదము చేయుస్వభావము గలవాడు వయస్సులో నలుబదేండ్లకు మించదుఆకార సౌష్ఠవము గూడ కలవాడు. ఈయన అండఁజూచుకొనియే మా ప్రయత్నములో దుముకుచున్నాము.

మూడవవాడు ఇతిహాసరావు. ఈతడు చరిత్రయనిన ప్రాణము విడుచువాడు చారిత్రిక దృష్టి ప్రమాణములను నిలువనిమెడల ఎట్టి యుత్కృష్ట గ్రంథమును గూడ తృణీకరించి వైచుటలో ఇతనిని మించినవాడుండడు. ఇతని ఉచ్ఛ్వాసనిశ్వాసములుగూడ చరిత్ర గ్రంథములే విడుదుననిన మీ రాశ్చర్యపడగూడదు. విద్యార్థి దశనుండి ఇతనికి చరిత్రలో నూటికి నూఱు గుణములను వడసి ప్రథానవిషయములలో "ఒంట్ల" గుణములు వచ్చుచుండెనని ఇతని జీవితకథా నిర్మాత యొకడన్నప్పుడు. ఇతడెంతటి, చారిత్రకపురుషుడో గ్రహింపవచ్చును ఎట్లు చరిత్ర (ఆనర్సు) పెట్టు కొనివచ్చినాడు. వయస్సు ౪౫ ఉండుమనగానికాననపరిశోధ కాలములకై మొదలయనవ వానయనక కాళ్లఱుగ దిరిగి తిరిగి, కొంత కాలముగాని వార్ధక్యమును కొనితెచ్చుకొనినాడు. మాయింటి కితడు తఱచుగా వచ్చుచు పోవుచు నుండెడివాడగుటచే, మా ప్రయత్నమున చేర్చుకొనఁ బడినాఁడు,

నాల్గవవాడు విజ్ఞానశర్మ, ఇతడు యూనివర్శిటీలో ఎం.ఏ. పట్టము సంపాదినవాడు, మంచివాడు, దేశసేవాపరాయణుడు, అధునిక విజ్ఞానమున అతిచేతిన ప్రజ్ఞాధురీణుడు, విజ్ఞానమని పేరుచెప్పగనే ఇతని దృష్టియంతయు పాశ్చాత్యదేశములవైపు ఒగ్గి చూచుస్వభావము గలవాడు. స్నేహపాత్రుడు. కావుననే, మా మేధావిశాస్త్రికిని ఇతనికిని తఱచు విజ్ఞానచర్చలు జరుగుచు తీవ్రరూపము దాల్చినను. గెల్చుకొని వచ్చుచున్నాము, శాస్త్రికిని ఇతనికిని వయస్సులో అంత వ్యత్యాసముండదు. ఇతడు కొంత వసుపుదాళి గలిగిన యెఱుపు. ఇతని మాటలలో నూటికసమేగాని కొంకరిరుగుల్లుండవు; మెత్తనమేగాని దడిగుద్ద గొంతుకోతయుండవు. బోధనాపాటవము. ఉత్కృష్టమైనది. కలవాడు. పిలువని పేరంటమునకు పోవడు; పిలిచినచోట్లకు బిఱ్ఱబిగియడు ఇట్టివాడు మాలోచేరుట మాకే భూషణముగ నున్నదని సగర్వముగ విన్నవింతును.

ఇంక మిగిలిన అయిదవవాడు, చిత్రగుప్తుడు-యమధర్మరాజు లేఖకుడుగాడు సుమండీ! వీడు నాకు స్నేహితుడు. చిన్నప్పటినుండి తెలుగువ్రాత ముత్యాలకోవవలె ముద్దులు మూటగట్టునట్లు వ్రాయుచుండుటవల్లను, ఎవ్వరెంతవేగముగా మాట్లాడినను, ఉత్తరేఖను చెప్పినను, కలము పట్టుకుండ నిలువబడి [illegible] వ్రాయు అలవాటు కలిగియుండుటచేతను, మా మేనత్త వానికీపేరు తగిలించినది. చెవికెంపు [illegible] యుండుటచే వానికిని ఈపేరు చిరకాలము పట్టియుండెను. మాట మాటాడితే, "ఇదిగో! మీ స్వాతంత్ర్యచేష్టలన్నియు వ్రాసిపెట్టుచున్నాను,జాగ్రత్త!" అని ప్రతివారిని బెదరించుకొని యుండుటను, నెత్తిని స్వల్ప కలిసినవాడగుటచే తగినట్లు పనికివచ్చునని మా ప్రయత్నమున చేర్చుకొన్నాము.

నాకు తెలియును, "ఏమిటి, మీరు తలపెట్టిన బృహత్తరమైన కార్యము?" అని అడుగుదురు మీరో సుదూరం [illegible] చెప్పుచున్నాను,వినుడు.

ఈ "పార్థివ" ఉగాదినాడు మే మందఱమును మాయింట సమావేశమై కాలక్షేపము కొఱకు మేమేదైన నొకకార్యమున్నాచ్చించుకొనుటకై తీవ్రముగా ఆలోచించితిమి. మాలో అందరును ఇంకో ఎంతో విజ్ఞానము [illegible] కేవలము మాటలు [illegible] [illegible], తెలంగాణ [illegible] విశ్వవిద్యాలయము చేసి మా [illegible] కారము చేయుట బాగుండునని లేక్కా కొందరూ కానిమేము యేదైన నొక క్రొత్తసంస్థను లేవదీసి పని చేయుటయా లేక ఉన్న యేయితర సంస్థ పక్షమునకైనా ప్రచార కార్యము సాగించుటయా? యను మీమాంస కొంతవరకు జరిగి క్రొత్తసంస్థ పెంటవచ్చు క్రొత్తగొడవలు మీదికితెచ్చిపెట్టుకొనుటకంటె ప్రాంత సంస్థలోనే మేమొక ప్రచారసమితిగా వైతాళిక సమితి యను పేరుతో సంబంధపడి పనిచేసినచో ఆసంస్థకును ప్రయోజనము కలుగును మాకును చేతినిండ పని కలుగునుగదా! యని నిశ్చయించితిమి.

మేము ప్రచారము చేయ దగిన సంస్థ మన హైద్రాబాదులో ఏదికలదు? అని యొక్కమాటు మనస్సులో పాలిఁజూచుకొనగా, "నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు" మాట చక్కగాస్ఫురణకువచ్చెను అందరికిని మిన్నందినంత సంతోషము కలిగినది, రాజకీయములతో ఏవిధమైన సంబంధములేని ఆ సంస్థపక్షమున పనిచేయుటకు మాలో ప్రతివారును ముందంజ వేసినారు ఇదియే కర్తవ్యమని యొక్క నిశ్చయమునకు వచ్చితిమి.

మేమా సాయంత్రమునకు పరిషత్కార్యదర్శితో సంభాషించితిమి. ఆయన యేమన గలడు? చీకటిని బత్తైమురేని కొఱవునకు కాదనునా? ఆయనయువెల్ల యేనుగు నెక్కినంత సంతోషము పొందినాడు వెంటనే పరిషదధ్యక్షుని యొద్దకు మమ్ములనుపిల్చుకొనిపోయి విషయమంతయు ఆయనకు నివేదించెను అధ్యక్షులు మమ్ములనెంతో బహూకరించుటయేగాక మేము నిజాంరాష్ట్రములో పర్యటనము చేయు ప్రచారోపన్యాసములను పక్షమునకొకసారి గోలకొండ పత్రికలో ప్రకటింతుమని అభయమిచ్చి మమ్ముల నెంతయు ప్రోత్సహించినారు. మేము తలపెట్టిన పనికి తాళ్ళకు [illegible] ఉత్సాహమును కలిగించుచుండ మేమేం చెయుకొంట వేయవలయునా? అందుచే ఇంక ముందునుండి మాకార్యక్రమమును మీకు ఎరుక పరుప గలము కుతూహలముతో ఎదురుచూచుచుండెదరుగాక యని ప్రార్థన

విధేయుడు

వైతాళికుడు

చంటి బిడ్డల మార్పు!
తల్లులకు తెలియదు!!
హైద్రాబాదు ప్రసవాలయంవింత

కొంతకాలము క్రిందట హైద్రాబాదునగరములోని ఒకా సర్కారీ ప్రసవాలయములో చంటిబిడ్డలమార్పు పొరపాటుతో జరిగెను. పిల్లలు పుట్టిన రెండుగంటల్లో ఈ మార్పు జరిగెను. ఆపిల్లల తల్లులు మతాంతరులు ఒక ముస్లింస్త్రీ యున్నూ ఒక క్రీస్తానీ స్త్రీయున్నూ రెండుగంటల వ్యత్యాసములో ప్రసవాలయములో ప్రసవించిరి. తెల్లవార ౫ గంటలకాలములో క్రిస్తానీ ప్రసవించెను. తర్వాత మునల్మానీ స్త్రీ ప్రసవించెను ఆయమపురి బిడ్డలను తొట్టిలో కడిగి పొరపాటున పిల్లలను మార్చిరి. మునల్మానీబిడ్డ క్రిస్తానీవద్దక్రిస్తానీబిడ్డను ముసల్మానీవద్ద పండబెట్టినారు కారణమేమంటే మొదటి శిశువును కడిగి పొత్తులలో బెట్టి చేతికి ఒక చిట్టీ కట్టి డ్యూటీ ముగిసిన నర్సువెళ్లిపోయింది రెండవ నర్సువచ్చి రెండవశిశువును కడిగి ఒక చిట్టీ ఆ శిశువుచేతికి కట్టిపోయింది. రెండు చిట్టీలు మాయమైనవి. పిల్లలు మారుమారైరి తల్లులకీసంగతి తెలియదు. తమపిల్లలేఅనుకొని [illegible] ఉన్నన్నిదినాలు పాలిచ్చి ముద్దాడి ప్రేమించి శిశువులను చంకబెట్టుకొని యెవరియిండ్లకు వారు పోయినారు. తర్వాత యీ పొరపాటు బయటపడింది. ముస్లిం పిల్లతండ్రి దరఖాస్తుపెట్టుకొని చాలాకష్టంతో పైరవిచేసి తన అసలు శిశువు ఇప్పించుకొని క్రిస్తానీ శిశువును క్రిస్తానీకప్పజెప్పినాడు.

స్వామి రామానందతీర్థ

నాకు నాతీనుపాదులేకావలయును

మచిలీపట్నములో జరిగిన ద్వాదశాంధ్ర మహాసభలో శ్రీ స్వామిరామానందతీర్థ (నిజాంరాష్ట్రజాతీయ నాయకులు)గారు తమసందేశాన్ని యిచ్చారు. వారువిన్ని సంవత్సరములబట్టిమో బాధ్యతాయుత ప్రభుత్వముకావలయునని ఆశయముతోనున్నారు మహారాష్ట్ర మహాసభవారునూ బాధ్యతాయుత ప్రభుత్వముకావలయునని గతమహాసభద్వారా కోరియుండిరి శ్రీస్వామీజీ కోరికప్రకారము ఆంధ్రమహాసభలోకూడా బాధ్యతాయుత ప్రభుత్వాంచను ప్రకటించిరి కమ్యూనిస్టులుగత భువనగిరిలో జరుపుకొన్న పదకొండవ మహాసభలోకూడా బాధ్యతాయుతప్రభుత్వము కావలయునన్న వాంఛను ప్రకటించలేదు వారుకోరుచున్నది [illegible] వహించు "[illegible]" ఇది ఒక విచిత్ర సంఘటన ఇవంతయూగమనించుకొన్న స్వామిజీ ప్రత్యేకముగా [illegible] సమావేశములో తమసందేశం [illegible] వారి మనసూరిలవిధముగా భాషించిరి. వారిభాషణ సారాంశము.

నేను కమ్యూనిస్టులలో [illegible] మహాసభ ఒకటిగా [illegible] కొంత ప్రయత్నము చేసితిని జాతీయవాదుల శక్తి [illegible] గండని ఇచితతట్టువముగా [illegible] నేను తలంచియుండ లేదు ఈమహాసభ ఇట్లు విజయవంతముగా హెచ్చుఉత్సాహముతో నెరవేర్పబడిన దిశక్తి చాలా వ్యక్తమవడగినది మీఉత్సాహమునుచాలా బాగుగా యున్నది నాకుకావలసినది జాతీయతావాదే జాతీయవాదులందరు సంఘటిత శక్తితో కృషిసల్పవలయును నేనుమమ్ములలో ఒకడగుదును మహాసభను చాలావెన్నెలను అనుభవగలజాల కర్తవ్యము ప్రోత్సాహించుటే నాపుణ్యక్షేత్రము.

కరీంనగరము జిల్లాలో నూలు కరువు

కరీంనగరము ౨౪-౬-౫౪

ఇచ్చట కొన్నివారములనుండి నూలు దొరకుట లేదు. చుట్టుపట్టు తాలూకాలనుండి మరియు గ్రామములనుండి రోజు వందలకొలది పద్మశాలీలు నూలుకైవచ్చి నూలుదొరకక తిరిగిపోవుచున్నారు. ఇచ్చటి నూలువర్తకులు ఒక వర్తకసంఘము ఏర్పాటుచేసికొని నామమాత్రం ౧౨,౧౬-౨౦ సంచుల నూలుఅమ్మిరి. ఇప్పుడు అదికూడ అమ్ముట లేదు. ఇంతకుముందు బ్లాకుమార్కెటులో అమ్ముచుండిరి, కాని ఇప్పుడు బ్లాకులోకూడ చాలా ఎక్కువ లేదు. దీనివల్ల పెక్కు పద్మశాలీయులు నూలుకొరకు ఏమిపనిలేకుండా పనిలేనందువల్ల వారిపొట్టగడవడం కష్టం కావున పెద్ద ఆందోళనతో రోజు కరీంనగరంవచ్చి నూలులేకపోవడంవల్ల తిరిగి పోవుచున్నారు. ఇక్లై సిరిసిల్లా తాలూకాలో గూడనూలులభించకవుండటముచేత కరీంనగరంవచ్చి రి సిరిసిల్లాతాలూకాచే నేత పారిశ్రామికులకు ముఖ్యకేంద్రము ఈతాలూకాలో సుమారు (౫౦౦౦) మగ్గములు కలవని పద్మశాలీయిచెప్పుచున్నారు. వీరందరుగూడ కొన్నిరోజులనుండి నూలుదొరకక విపరీతకష్టములకు గురియగుచున్నారట. సిరిసిల్లానూలువర్తకులు పద్మశాలీలు వీరుకూడ ఒక వర్తకసంఘం ఏర్పాటు చేసుకున్నారు. వీరు గూడా ఏదో నామమాత్రం ఒకటిరెండు పెట్టెలు అమ్మి మిగతనూలు దాచివేసి బ్లాకులో అమ్ముకొనుచున్నారట. కొన్ని మొగ్గములకు ఒకటిరెండుకట్టలమాత్రంఇచ్చి దొంగరశీదులు నూలుఅమ్మినట్లు తయారు చేసినారట. అందుచే సిరిసిల్ల స్థానిక పద్మశాలీలు సుమారు రెండువందలు చుట్టుపట్టు గ్రామములవారు నూట ఏబదిమంది మొత్తము సుమారు మూడువందల యాభైమంది అర్జీలు పెట్టి ౬-౪-౫ తేదులందు అం. మ. స. సిరిసిల్లతాలూకా సంఘ కార్యకర్తతో కరీంనగరం వచ్చిరి. కరీంనగరంజిల్లా సంఘకార్యదర్శిగారు వారినితీసుకొనిపోయి నూలు ఇనస్పెక్టరుగారివద్ద దరఖాస్తు ఇవ్వగా ఇనస్పెక్టరుగారు సుమారు [౨౦౦] మందికి ఒక్క మొగ్గానికి పర్మిట్లు ఇచ్చిరి. మిగతవాళ్లకు (౧౫౦) మొగ్గములవారికి సిరిసిల్లా నూలువర్తక సంఘమువాళ్లను వీరికి నూలు ఇవ్వవలసినదిగా వ్రాసి పంపిరి. వీరుగూడ పర్మిట్లు ఇవ్వమనగా పర్మిట్లు లేవు హైద్రాబాదు పోయివచ్చినతర్వాత నాకు ఇంక పర్మిట్లు ఇవ్వమని కమీషనరుగారు అప్పట్లయితేఇవ్వగలమనిరి. ఇంక మిగిలినవారికి ఇప్పుడునేను ఏమి చేయజాలనని, ఇటుల ప్రతిరోజు ఎందరో వందలు పద్మశాలీయులు ఎంతోదూరమునుండి ఇచ్చటికిప్రతిరోజువచ్చి తిరిగిపోవుచున్నారు. నూలు ఎన్నిస్పెషలు వస్త్రములు ఇప్పుడు ఇంక నూలురాలేదు వచ్చిన తర్వాత ఇవ్వగలమని త్రిప్పివేయుచున్నారు. ఈ యుద్ధసమయములో ఎంతోబట్ట ఉత్పత్తి గావలసిన రోజులలో నూలు దొరకక ఉత్పత్తి సంఘము మరియు చేనేత పారిశ్రామికులకునూలుకొరకు వనవాసము ఉండవలసివచ్చే రోజులు రావడం చాల శోచనీయం కావున ప్రభుత్వంవారు ఇందుకు తక్షణ కట్టడి చేసి కోటాలు రద్దుచేసి కోఆపరేటివ్ స్టోర్సు ఏర్పాటుచేసి సక్రమమైన నూలు పంపకం జరుపవలెనని ప్రార్థన.

జ్ఞాన నికేతన వార్షికోత్సవము

ఖమ్మంమెట్టు

నికేతనపు ఎనిమిదవ వార్షికోత్సవము ఏప్రిల్ ౧౨ ౧౩ తేదీల (అనగా చైత్ర ౩౦లు) సనచైత్రశుద్ధ గురు,శుక్రవారాలలో శ్రీకరం నరసింహంగారి అర్యవైశ్యవసతిభవనములో జరుగుతుంది. ప్రముఖాంధ్రయువకులు శ్రీకాళోజి నారాయణరావుగారు, అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రదేశగ్రంథాలయ సంఘకార్యదర్శి, శ్రీపాతూరి నాగభూషణంగారు వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తారు. సుప్రసిద్ధవేత్తలు, శ్రీగోపరాజు రామచంద్రరావు ఎం.ఏ. వెరుచూరి వెంకటనరసింహం పంతులు చిరుమామిళ్ళ శివరామకృష్ణప్రసాదు, జలవల్లభుల పురుషోత్తం ఎం. ఏ.గార్లు మొదలయినవారు చాలామంది విచ్చేసి ఉపన్యసించనున్నారు. ఈ సందర్భంలో ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ తెలంగాణా కార్యాలయ ప్రారంభోత్సవము శ్రీగాదిచర్లహరిసర్వోత్తమరావు ఎం ఏగారు జరుపుతారు.

బెంగాలు ప్రభుత్వం కూల పడింది

బెంగాలులోని మంత్రి వర్గమువారు తెచ్చిన ఒక బిల్లును అంగీకరించుటలేదని మూడవసారి అధిక్యములో శాసన సభ్యులు తోసివేసిరి. ఇంగ్లీషు సభ్యులంతా ఇందుమించు ఒ మంది పూర్తిగా సర్కారీ పక్షన వోటిచ్చినా లాభం లేకపోయింది. కాంగ్రెసువారి మంత్రిమైన సర్ నజీముద్దీన్ సాహెబ్ నట్టిగుండెమనిషి. ఈ బిల్లు ఓడిపోతే మేమేమైనా ఓడినామా? మావార్లుహొందుటకు ఈనాదేగాదేదు.వారువస్తే ఇక్లైందు కొరుంది. మేము నామంత్రివర్గం గట్టిగా నిలబడ్డాము రాజీనామా ఇయ్యం అని మొండికి వేసుకొన్నారు. అట్లయినా స్పీకర్‌గారు తామేమని నిర్ణయం చేస్తారు. అని ఓ సభ్యుఎడిగినారు. స్పీకరిట్లు తీర్పు చెప్పినారు. "ప్రవేశపెట్టినది చాలాముఖ్యమైన శాసనం. దాన్ని త్రిప్పివేసినారంటే అధిక సభ్యులకు ఇప్పటి మంత్రి వర్గం మీద నమ్మకం లేదన్నమాట. కాని ఈ మంత్రివర్గం పనిచేసు చాలదు కాసన సభకు వచ్చిన మంత్రివర్గం వచ్చే నరకు ఈ మంత్రి వర్గం పనిచేస్తుంది [illegible] సాగుతుంది అన్నదే ప్రశ్న.

ఆంధ్రసారస్వత పరిషత్తు శాఖ

గోపాలపేట

ఉగాదినాడు శ్రీ వాణీగ్రంథాలయమునందు పంచాంగ శ్రవణ సభ జరుపబడెను. అందు రాదాపు ముప్పదిమంది యువకులు వచ్చియుండిరి. ఇదే సందర్భమున కార్యదర్శులగు బిరుదు వెంకటశేషయ్యగారు ౧౩-౨-౫౪ నాటి గోలకొండ పత్రికలో ప్రకటించిన యాదేశముల నైచించిని చదివి యువకులందరకును బాగుగా బోధపడునట్లును ఇట్టి అమోఘమగు విధులను తెలంగాణమున సుస్పష్టి యయిన ఆంధ్రులందరును ఈనడవ కాళమును వీరకనిరంతర మాచరణకో సుంచినంయు తక్కిన సోదరమందిరి కంతయు యాచరణీయముగా జేయువలయుననియు నేటినుండి పరిషత్తువారొనర్చిన దీక్షనే బూనవలయుననియు మన విద్యా సంస్కృతి భాషా సారస్వత ములను మన మాచరణీయములో తప్పక యుంచవలయును ఇంతలో మన యాంధ్ర సారస్వత పరిషత్తునుండి మన సోదర సోదరీమణులందరును అక్షరాస్యులనుగా చేయునుద్దేశ్యముతో అతి సులభ శైలిలో అందరకు బోధపడునట్లుగా పెద్దల ప్రథమ శిక్షకును గ్రంథములను వెలువడు యుడు అప్పుడు మనము అవకాశమును జారవిడువక సారస్వత సేవను దీక్షగా చేయవలయును ఇట్టిది మన ప్రతి ఆంధ్రుని కర్తవ్యమనియు బోధింపబడెను.

జూజాల వాసుదేవశర్మ
కార్యదర్శి,

హిట్లరుకేమిశిక! నీగ్రో నడుగండి!!

అమెరికాలో ఆఫ్రికావాసులగు నీగ్రోలు అను నల్ల జాతులపై చెప్పరాని అన్యాయాలు చేస్తున్నారు. ఈ అన్యాయాలను గూర్చి ఇంతలో ఒక అమెరికా పత్రికాధిపతి విపులముగా నిష్పక్షపాతంగా వ్రాయుచున్నాడు. ఒక నీగ్రో పిల్లను ఒక దొరఅడిగినాడట "హిట్లరుకు ఏంశిక్ష యిస్తే బాగుంటుంది" అని వెంటనే ఆబాలిక యిట్లన్నదట

హిట్లరుకు నల్లరంగు పూసినల్లగా నిద్దీవానివలె కనబడేటట్లుచేసి ఈ సంయుక్త అమెరికాకు పట్టుకొనిరండి"

దీన్నిబట్టి నల్లవారిపై జరిగే అత్యాచారాలు వెల్లడి యగుచున్నవి.

అమెరికాలో జెయిళ్ళలోయుండే తెల్ల అమెరికనులు జెయిళ్ళలోని నల్ల నీగ్రోలతో కలిసి భోజనం చేయరు ఇదీ అక్కడి పరిస్థితి

\+ \+

అహమ్మదు నగరు జెయిలులో ఉన్న కాంగ్రెసు నాయక ఖైదీలను అచ్చటినుంచి ఇతర ప్రాంతాలకు మార్పు చేస్తున్నారట

\+ \+

బరోడాకు సర్ బి యల్ మిత్రాగారు దివానుగా నియమింప బడినారని అంటున్నారు.

\+ \+

గత సంవత్సరం లండనులోని ఒక ఇండియా రిజర్వు బెంకు మాత్రమే ఇండియాకు ౧ కోటి ౧౬ లక్షల తులాల బంగారు అమ్మినది.

\+ ×

బొంబాయిలో కుక్కలమీద మోజుజనులకెక్కువైంది కుక్కల సాలిటీ నైతెస్సులుఇంచులా కుక్కలకుతీసికొన్నారు. లైసెన్సుతీసుకొన్నవారిలో ఎక్కువమంది స్త్రీలే ఉన్నారు.

ఒక దొరసానివద్ద ౧౨ కుక్కలున్నవి. వాటిపై నెలకు ౩౦౦ రూపాయలు వ్యయం చేస్తున్నది.

ఇంకో దొరసానివద్ద ౧౦ కుక్కలున్నవి. వాని "హవాఖోరి" వాహ్యాళికిగాను ప్రత్యేకముగా ఒక మోటారు ఏర్పాటు చేసింది.

పోయిన సంవత్సరం బొంబాయిలో ౨౦౫౦ మందికి కుక్కకాట్లతో ఆసుపత్రిలో చికిత్సపొందిరి.

జిన్నా హాహాకారాలు

హాయిడే అను జనాబ్ జిన్నాసాహెబుగారివద్ద కొక మిత్రుడు వెళ్లి ఎదుటొక విచారకరవార్తను తెలపురాను గట్టిగుండెతో వినండి. అనిఅన్నారట "ఓహో నాగుండె బలేగట్టిది ఎంతటిఘోరవార్తనుచెప్పినా చల్లగా చావుకబురును విన్నట్లుగావింటాను. అనిఅన్నారట "బెంగాలుమంత్రి వర్గము కూలిపడింది"

జిన్నా"హాయ్,హాయ్

"సరిహద్దు సూబా మంత్రాంగం పడిపోయెను. అసాములో పడిపోయెను పంజాబు విడుగబడెను ఇక పాకిస్థానెక్కడిదన్నదని అంటారు."

జిన్నాసాహెబ్— "మళ్లీ ఎన్నికలుపెస్తే తెలుస్తుంది, అంతాపాకిస్తానుకే వోటిస్తారు"

పిల్లను చంపవకుంటే తండ్రిలకుజెయిల్!

హిస్పెయిన్‌లో నిర్బంధ ప్రారంభవిద్యను ఏర్పాటుచేసినారు. పిల్లలను పంపనితండ్రులకు శిక్షయిస్తా మని శాసించినారు. మొన్న ౧౧మంది తండ్రులను పట్టుకొన్నారు మీపిల్లలెందుకు పంపలేదని అన్నారు. వారి పిల్లలను పట్టుకొని పోలీసులకు ఇవ్వనాలు [illegible] ఇచ్చినా [illegible] వారికి [illegible] నెలలు శిక్షవిధించి జెయిలులో వేసినారు.

గోలకొండ గ్రంథాలయము

చుక్కాని

కర్త: — శ్రీ మంచళ్ల సుదర్శనాచార్యులు గారు పుటలు ౨౬౦. గ్లేజు కాగిదాలు. వెల ౧-౮-౦ లభ్యస్థానం. గ్రంథకర్తగారు, గ్రీన్‌గేట్సు. హైదరాబాదు, దక్షిణ హైదరాబాదు.

దీని ప్రచురించుటకు గుప్త దాత లెవరో ... మిచ్చినారు. కాని పేరు ప్రకటింపవద్దని ఆ కట్టెనారట.

ఈ గ్రంథమందు గ్రంథకర్త గారు యోగ్యశీల అను సోదరిని కల్పించుకొని ఆమెకు వివాహమునకు ముందు వివాహానంతరం వర్తించుకోవలసిన విధులన్నీ బోధించినారు.మహాత్మా గాంధి గారి యంగ్ ఇండియాలోని బ్రహ్మచర్యమును గూర్చిన కొన్ని భావాల నుదహరించినారు.

శైలి గ్రాంధిక శైలి. సులభమగు మాటలలో తన అభిప్రాయాన్ని వెల్లడించినారు. ఈగ్రంథము సాంఘిక సమస్యలతో సంబంధించినది. హిందూ స్త్రీ ఈకాలములో ఎట్లు జీవించవలెను అను విషయమందు ప్రాధాన్యము వహించినది. సాంఘిక విషయాలలో ఏనాడైనాసరే ఏదేశముదైనాసరే భిన్నాభిప్రాయా లుండితీరును. ఈగ్రంథమును చదివినవారు "స్త్రీ" అను మరొకరు వ్రాసిన గ్రంథాన్ని చదివితే మూర్ఛపోగలరు. ఇందుప్రాచీనపద్ధతులకే యెక్కువ తావిచ్చినను ఆచార్యులుగారు కొత్త బాధలేని సంస్కారం చేయవచ్చునని సెలవిస్తున్నారు. బాలికలకు ౧౦ ఏండ్లనుండి ౧౨ ఏండ్ల లోపల పెండ్లి చేస్తే బాగుంటుందని భావిస్తారు. వితంతు వివాహము కూడనే కూడదంటారు. "పంచవర్ష నారీణాం పతిరన్యో విధీయతే"అన్నకలియుగశాస్త్రమునుగుదించివీరేమభిప్రాయపడుదురో? బాలవితంతులకు పెండ్లి వద్దంటారా అని ప్రశ్నించుకొని అయితే మరీ బాల్యవివాహ మెందుకు చెయ్యవలె అని కూడా ప్రశ్నించుకొన్నారు, పాతివ్రత్యము స్త్రీలకు ముఖ్యం. స్త్రీకి శాంతి, ఓర్పు, క్షమ, వినయం మున్నగు సుగుణాలవసరం అని గ్రంథకర్తగారన్నారు. పురుషులకుగూడా బహుభార్యత్వ మెందుకండీ అని సవాలు వేసినారు. మొత్తముపై ఈగ్రంథము సనాతనులకు సంస్కారులకు మధ్యన స్థాన మేర్పాటు చేసుకొన్నట్టిదిగా స్ఫురిస్తున్నది. గ్రంథకర్తగారిప్రయత్నం అభినందనీయము. స్త్రీలు ముఖ్యముగా చదువదగినట్టిది.

పుచ్చిన గింజలవల్ల అనారోగ్యం

ఢిల్లీ శాసనసభలో ఓకసభ్యుడుభారతదేశమునకు సర్కారువారు ధాన్యం నష్టయి విషయ ము లో చన వంపించిన విధానాన్ని తీవ్రముగా విమర్శించెను. సర్కారువారు తమ కొట్లలో గింజలను పెట్టుకొని కాపాడలేకపోయిరి. అక్కడున్న ధాన్యాన్ని పాడు చేసిరి. ఆ పాడు గింజలను జనులకు పంపుతూ ఇచ్చిరి. దక్షిణ ఇండియాలో నూటికి ౯౦ వంతులు అనారోగ్యంపాలైపోయింది. గతే వంగ సుబ్బారావుగారు "హైద్రాబాదు రాష్ట్రమునుండి తెచ్చిన జొన్నలను ఒక్కసంవత్సరం బయటికితీయకుండా కొట్లలో మూసిపెట్టిరి, దానివల్ల గింజలు చెడిపోయెను. సర్కారువారికి గింజలు నిలువచేసేది తెలియదు. రైతులనుండి అయినా పాఠం నేర్చుకోరాదా?" "అవి నెల్లూరికైనా పంపకుండేటంత రైతులవద్దలేకుంట చేసినారు అది దంగగాదు" అన్నారు.

మహాత్మాగాంధీగారు అనుచరులతోసహా ఖాళీవారమునాడు బొంబాయిచేరిరి. కస్తూరిబా నిధివిషయములో ఏర్పాట్లు చేయుటకే వారు బొంబాయికివెళ్లిరి, నాలుగైదు దినాలకంటె యెక్కువగా బొంబాయిలో ఉండరట.

\+ \+

ప్రకటన

హైదరాబాదు నగరము నాంపల్లి బాలవిల్ మొహల్లా ఛాస్మా వాసియండున్న బ్రహ్మశ్రీ ఇల్లు గోపాలాచారి గారికి చెందిన కవేలి యింటి నెం. 504 నుండి కల దానిని రు 2500/- 503 రెండువేల ఐదువందల రూపాయలకు నేను కొనుచున్నాను. ఈ యింటి మూలక ఆయిసోయినది ఒక నెల దినములలోగా రిజిష్టరీ చేయించుకోవలెను ఎవరికైనా సదరు బ్రహ్మశ్రీ గారినుండి అయిడిపై హక్కు న్నమెడల ప్రకటన తేదీనుండి వార్లు తమ ముస్సోదా యిప్పటిదిపత్రాలతో వచ్చి తెలుపవలెను. తరువాత యెట్టి తగాదా చెల్లజాలదు.

ఇట్లు
యం. ఈశ్వరరావు
నాంపల్లి [illegible] మొహల్లా [illegible]
[illegible]
పోష్టుమాష్టరీ. ఆఫ్గనుజ్.

నిర్మాణ కార్యక్రమం ద్వారా స్వాతంత్ర్యం

గ్రామసేవా విధానం— గాంధీగారి బోధ

౨౪ మార్చినాడు సేవా గ్రామములో అఖిలాంధ్ర ఖాదీ సేవకులసభ మహాత్మా గాంధీగారి సమక్షములో జరిగెను. అన్ని ప్రాంతములనుండి ఖాదీసేవకులు వెళ్లియుండిరి. హైద్రాబాదునుండి కూడా ప్రతినిధులు వెళ్ళియుండిరి. అప్డు సభాసదులనుద్దేశించి మహాత్మాగాంధీగారిట్లు మాట్లాడిరి,

నేను ౧౯౨౬ సంవత్సరంలో చెప్పినదానిని ౧౯౪౨ ఆగష్టునాటి సభలో చెప్పి యుంటిని. అది నేను కొత్తగా చెప్పిన మాట కాదు. నేను సజావుగా ౧౨౫ ఏండ్లు జీవించి దేశసేవ చేయదలచినాను. సత్యాగ్రహమెన్నడునూ అద్దాలు చెప్పరాదు. దాను నుద్దేశించని విషయాలను చెప్పరాదు. కాని నేను ఆశాగ్రహి గన్నమాటనాను. అహింసా మూలమైన ఆత్మనిగ్రహమును నేను నేర్చుకొన్నాను. పూర్తిగా దాన్ని సాధించలేను. పాత అలవాట్లు ఒక్కసారిగా పోవు కదా? ఎవరైనా ప్రశ్నలు వేయదలచినచో యండి సమాధానాలు తెలుపుతాను,

ఆ దేవిధంగా ప్రశ్నలు కురువ మొదలుపెట్టెను

ప్రశ్న—రాజకీయాలను నిర్మాణ కార్యక్రమంలో కలుపవచ్చునా

గాంధి—నిజమే రాజకీయాలను నిర్మాణ కార్యక్రమములో కలియ బెట్టరాదు, కాని నామూలు అరణ్యరోదనముగానే యుండును. కాని మహాభారతములో చెప్పినట్లుగా "ఎవడైనా వినినీ వినకపోనీ సత్యము ప్రకటిస్తూనే ఉండవలెను" నేను ౧౯౨౦లో నిర్మాణకార్యక్రమాన్ని దేశానికిచ్చినాను, ఆనాటినుండి నాకు దానిలో విశ్వాసం పెరుగుతూ పెరుగుతూ వచ్చింది. నేను మళ్లీమళ్లీ అంటాను, మిద్దెలెక్కి కేకలేస్తాను. అదేమనగా నేను క్రొత్తగా అనుభవ పూర్వకముగా దేశానికిచ్చిన ౧౫ సూత్రాల నిర్మాణ కార్యక్రమమును ప్రజలు సాగిస్తే స్వరాజ్య మదంతకదేవస్తుంది జనులు దాన్ని అచరించకుంటే నేనునా ప్రిస్క్రిప్షన్ (మందు)లో ఏమిన్నీ మార్పుల చేయను.

ప్రశ్న—బొంబాయిలో కాంగ్రెసు పక్షమున అంటరానితనం నిర్మూలించుటకై ఒక దినం ఏర్పాటుచేయగా అంబేద్కర్‌వర్గంవారు దానికివ్యతిరేక ప్రచారంచేసిరి. అందుచే హరిజన సమస్య వ్యవసాయ కూలీ సమస్యలు కాంగ్రెసు పక్షమున చేయకుంటా విడదీయుట మేలుకాదా;

గాంధీ—ఒకరేమంటారో అన్నదానిని లెక్కపెట్టవద్దు డీ అంటేవారి స్థానములో మనమే ఉండే మన అహింస గాలికెగిరిపోతుండెనో మనం అఘోరాలను సహించియుండే వారమా? కాన మన హృదయాలలో ఏమూలలోకూడా అంటరానితనం వాసన కూడా లేకుండా పరిశుద్ధి పొందవలెను.

హిందూ మతం నిలువ వలెనంటే అస్పృశ్యతా ధ్వంసం కావలెను అస్పృశ్యత లేకుంటే హిందూమతం చుడుచుకొని పోతుంది, అన్న భావంనాలో మరింత స్థిరపడింది. నేను హిందువునైనకారణంచేత సమూలముగా ఈ అంటరాని తనాన్ని నిర్మూలించ గోరుతాను. అది నిర్మూలమగుట స్వరాజ్య సంపాదనమునకొరకు హేతువగును. ధర్మము అనగా విధి నిర్వాహణము దాకా చిక్కులతో కూడినట్టిది. అది మార్కెటులో ధరకు దొరికే వస్తువుకాదు. కాంగ్రెసులో ఏదైనా లేక బయటయుండినైనా హరిజన సేవ చేయు వారంతా స్వధర్మ నిర్వాహణం జేసిన వారిని కావిస్తారు. ఇదే నియమము వ్యవసాయకార్మిక సమస్యలందున్నూ వర్తించును.

ప్రశ్న—ఖాదీ విధిని వ్యవసాయమునకు,నయీతాలీమ విద్యాబోధనకుయిప్పుడుగవానికుపయోగించవచ్చునా

గాంధీ—వీలులేదు. ఏ సంస్థకై ద్రవ్యాన్ని వసూలు చేసినారో దానిని ఆసంస్థకే వినియోగించవలెను నా ౫౦ ఏండ్లసేవలో చాలా సంస్థలు నా చేతిలో వర్ధిల్లినవి. నేను సుహృన్మిత్రునైనందున వర్ధిల్లినవనరాదు. నేను పైసా పైసా లెక్క సరిగా వినయోగించి సక్రమంగా లెక్క అప్పచెప్పినాను. ఏసంస్థలకు సరియైన సమ్మకమైనా వ్యయం లెక్కలు ఏర్పాటుయుండునో ఆ సంస్థపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది. వారేవచ్చి పైకమిచ్చిపోతారు.

ప్రశ్న—గ్రామసేవకులకు ఖాదీ సంఘాలను అప్ప చెప్పితే బాగుండదా?

గాంధీ—ఇప్పుడే నిష్కర్షనియం చేయజాలము. మన గమ్యస్థానాన్ని చేరుకొనుటకు నాతో ఎంతోదూరం పరుగులు, కాని ప్రయాణమంతా కొండెక్కినట్లుగా ఉన్నది. బ్రిటిషువారి పరిపాలనక్రింద మురిచే హిందూదేశములో బహుకాలమునుండి దాసపరిణామాలవాట్లు పడిరిరి. మనలో వ్యక్తిత్వము ఉత్సాహము చచ్చిపోయినవి నిరాశ అనే పక్షవాతము మనలను పీడిస్తున్నది. ఈపోయిన గుణాలను మనము అలవరచుకుంటే స్వాతంత్ర్యము వచ్చినట్టుంది, నిర్మాణకార్యక్రమాన్ని సాగించవలెను. స్వాతంత్ర్యము వచ్చితీరుతుంది అది అగమనోన్ముఖమైనది. రాజకీయ స్వాతంత్ర్యముతో నేను తృప్తిపడను, మనదేశమునుండి దాలాదాలా అనలుపెట్టుకొన్న ప్రపత్తి కూడా తృప్తిపడదు. కేవలము రాజకీయ స్వాతంత్ర్యముతో ఇండియా తృప్తిపడితే మరునాడేమో హిమాలయములోనికి వెళ్లిపోతాను, నా దావాల అవసరమున్నవారు నన్ను వెదుకుంటూవస్తారు.

ప్రశ్న—ముందు ఖాదీవిధానమెట్లుండవలెను.

గాంధీ—ఇంతవరకు బొంబాయి ఖాదీ విషయములో మనదేశం పూర్తి జైస్వరుగానుండవలెను ఖాదీని యితర ప్రాంతాలనుండి తెప్పించి బొంబాయిలో అమ్ముచుండిరి, అది సరికాదు స్థానికావసరాలకు ప్రధమంగా ఆ స్థానములోనే ఖాదీ ఉత్పత్తి కావలెను. ప్రతివారున్నూ తనో తనయింటి వారో నూలు వడికి ఖాదీని పొందవలెను ఖాదీ వగ్రామపరిశ్రమలకు సూర్యమండలమువంటిది. వ్యవసాయము గూడా దాని మరిదునా క్షేత్రమే ఎందుకంటేఈనాడు రైతులకు భూములపై అధికారంలేదు. గ్రామాధికారులద్వారా సర్కారువారు వ్యవసాయాన్ని ఆక్రమించుకొన్నారు జనంలో ఆత్మ విశ్వాసం నశించినది"

గోలకొండ పత్రిక

Golkonda Patrika

Vol 19 No 9 | *Published on every Monday and Thursday, Hyderabad-Dn* | 2 - 4 - 45

మ. ఘ. వ. నిజాం స్టేటు రైల్వే

1 ఏప్రిలు 1945 నుండి అమలులోనికివచ్చు రైళ్ళ రాకపోకల కాలముల సంక్షిప్త పట్టిక

బ్రాడ్‌గేజి

		2 ప్యాసింజర్	78 రైల్‌కార్	22 మిక్స్‌డ్	4 ప్యాసింజర్	10 రైలు కార్	12 ప్యాసింజర్
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
వాడి	రా	8 - 40		పర్లీ నుండి	12 - 10	బీదర్‌నుండి	
బేగంపేట	పో	8 - 10		21 - 6	16 - 16	17 - 8	
హైదరాబాదు	రా	8 - 27		21 - 20	16 - 33	17 - 21	
దక్కను	పో	8 - 50	13 - 16	21 - 38	16 - 46	17 - 27	19 - 28
సికింద్రాబాదు	రా	9 - 30	13 - 32	22 - 00	17 - 20	17 - 34	20 - 0
	పో	10 - 10	13 - 37				20 - 25
ఖాజీపేట	రా	13 - 34	15 - 57				23 - 12
						14 మిక్స్‌డ్	6 గ్రా. ట్రం. ఎక్స్‌ప్రెస్ 21 - 35 ఢిల్లీనుండి
బల్లార్షా	రా						
	పో					17 - 0	22 - 5
ఖాజీపేట	రా					0 - 20	3 - 20
						8 మిక్స్‌డ్	3 - 54
	పో	13 - 51	16 - 0			1 - 15	8 - 35
బెజవాడ	రా	19 - 15				7 - 40	మద్రాసు
	పో						0 - 25

		1 ప్యాసింజర్	7 మిక్స్‌డ్		3 ప్యాసింజర్	5 గ్రా. ట్రం. ఎక్స్‌ప్రెస్	9 రైల్‌కార్	21 మిక్స్‌డ్	77 రైలుకార్
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
బెజవాడ	రా					17 - 50 మద్రాసు నుండి			
	పో	6 - 45	20 - 0			18 - 22			
ఖాజీపేట	రా	12 - 00	2 - 47			23 - 0			17 - 6
			13 మిక్స్‌డ్						
	పో		5 - 40			23 - 40			
బల్లార్షా	రా		12 - 50			4 - 45 ఢిల్లీకి			
	పో					5 - 15			
ఖాజీపేట	రా			11 ప్యాసింజర్					
	పో	12 - 26		4 - 4					17 - 10
సికింద్రాబాదు	రా	16 - 35		7 - 0					19 - 33
	పో	17 - 52		7 - 15	9 - 0		10 - 20	6 - 10	19 - 38
హైదరాబాదు	రా	18 - 17		7 - 43	9 - 29		19 - 35	6 - 33	19 - 53
[దక్కన్]	పో	18 - 38			9 - 52		10 - 40	6 - 51	
బేగంపేట	పో	18 - 50			10 - 6		10 - 53	7 - 6	
వాడి	రా	23 - 16			15 - 2		బీదరుకు	పర్లీకి	

మీటర్‌గేజి

			35 ప్యాసింజర్		41 పటేల్
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
ద్రోణాచలం	పో		11 - 16		17 - 15
కర్నూలుటౌను	రా				18 - 35
				34 ప్యాసింజర్	32 ప్యాసింజర్
కాచిగూడ	రా	9 - 57	19 - 20		
	పో	10 - 2	19 - 30	5 - 45	16 - 10
సికింద్రాబాద్	రా	10 - 20	19 - 58	6 - 16	16 - 35
	పో			6 - 30	17 - 00
పూర్ణా	రా	44 మిక్స్‌డ్		15 - 20	1 - 40
	పో	16 - 45		15 - 53	2 16
పర్బని	రా	17 - 17			
	పో	18 - 00			
		పర్లీకి			
జాల్నా	రా			20 - 1	5 - 46
	పో			20 - 16	5 - 58
ఔరంగాబాద్	పో			22 - 2	7 - 40
మన్మాడ్	రా			1 - 12	10 - 23

		33 ప్యాసింజర్	31 ప్యాసింజర్		
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
మన్మాడ్	పో	2 - 32	14 - 20		
ఔరంగాబాద్	పో	5 - 20	17 - 23		
జాల్నా	రా	7 - 3	18 - 15		
	పో	7 - 18	18 - 30		
				43 మిక్స్‌డ్ పర్లీనుండి	
పర్బని	రా			2 - 35	
	పో			3 - 16	
పూర్ణా	రా	10 - 47	23 - 3	4 - 20	
	పో	11 - 17	23 - 33		
				36 ప్యాసింజర్	33 ప్యాసింజర్
సికింద్రాబాద్	రా	20 - 5	8 - 53		
	పో	20 - 25	9 - 15	7 - 20	17 - 35
కాచిగూడ	రా	20 - 42	9 - 40	7 - 30	17 - 50
	పో	....	....	7 - 37	17 - 54
మహబూబ్‌నగర్	రా				21 - 4
					42 మిక్స్‌డ్
కర్నూలుటౌను	రా				.....
	పో				19 - 35
ద్రోణాచలం	రా			15 - 25	22 - 00

ఇంకా ఇతరవివరముల కొరకు స్టేషన్లలో యుండు [illegible] టైంటేబుల్ అండ్ గైడ్‌ను చూడండి.

ఆర్. హైదరీ
ఆ. చీఫ్ ట్రా: సూపరింటెండెంటు

[illegible] పార్టీనుండి విసర్జనం

[illegible] శ్రీ ([illegible]) [illegible]

[illegible] ద్వారా వ్రాసిన జాబువలన తెలుసుకున్నాను. [illegible] సంఘ [illegible] వహించవలసి వచ్చియుండెను. [illegible] విద్యమునకు [illegible] నాకు [illegible] అంగీకరించ ప్రార్థన

[illegible] గోపాలం [illegible]

నూలు ఇబ్బంది

[illegible]

[illegible] నగరం [illegible] వ్యాపారమునకు [illegible] వచ్చును. [illegible] కాని [illegible]

[illegible] దరో [illegible] అనుమతి [illegible] సంవత్సరముంచో [illegible]

[illegible] హైదరాబాదు [illegible] శ్రీ [illegible]

Printed and Published [illegible] at Golkonda Press. Editor: S. PrathapaReddy.BA.B.L.